## ప్రపంచ పర్యావరణ దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణ



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్3, ప్రభాతవార్త:** తెలంగాణ కాలుష్య నివారణ మండలి ఆద్వర్యంలో ప్రతి సంవత్సరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్బంగా ఈనెల 5వ తేదీన పర్యావరణం పైన ప్రజలలో అవగాహనకార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ ద్వారా అవగాహన గోడ పత్రికలను తెలంగాణ పొల్యూషన్ బోర్డు ప్రాంతీయ కార్యాలయం జిల్లా వారి ఆద్వర్యంలో విడుదల చేయడం జరిగింది. జిల్లాఅదనపు కలెక్టర్ విజయేందర్రెడ్డి, జేఎల్బీ (డిఆర్ఓ) హరిప్రియ, జిల్లా రెవెన్యూ అధికారి రాంమోహన్, సహాయక పర్యావరణ శాస్త్రవేత్త లింగయ్య పాల్గొన్నారు.




## నకిలీ సర్టిఫికెట్లతో విదేశాలకు పంపుతున్న ముఠా అరెస్ట్

**శంషాబాద్, జూన్ 3. ప్రభాతవార్త :** నకిలీ సర్టిఫికెట్లతో విద్యార్థులను విదేశాలకు పంపుతున్న ముఠా గుట్టు శంషాబాద్ పోలీసులు రట్టు చేశారు. నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. శంషాబాద్ ఏసిపి శ్రీకాంత్ గౌడ్ ఆర్జిఐ ఇన్స్పెక్టర్ బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం పంకిరు గోపాల్ రెడ్డి అనే వ్యక్తి ఉన్నత చదువు కోసం హైదరాబాద్ నుంచి అమెరికా బయలుదేరాడు. అమెరికా . డల్లాస్ లో తన అకాడమిక్ నిష్పత్తి బలహీనంగా ఉండడంతో ఇమిగ్రేషన్ అధికారులు తిరిగి హైదరాబాద్ పంపించారు . ఇప్పటివరకు దాదాపు 15 మంది విద్యార్థులను ఈ విధంగా నకిలీ పత్రాలతో పంపినట్లు అధికారులు గుర్తించారు. ఇమిగేషన్ అధికారులు. శంషాబాద్ ఎయిర్ పోర్టు లో గోపాల్ రెడ్డి ని అదుపులోకీ తీసుకొని శంషాబాద్ పోలీసులకు అప్పగించారు. పోలీసులు . విచారణ చేపట్టిన తర్వాత హైదరాబాద్ లోని బి.ఎన్.రెడ్డి నగర్ హస్తినాపూర్ లో తనిఖీలు నిర్వహించిన పోలీసులు అతని దగ్గర నుండి పది లక్షల రూపాయలు. 12 ఐ ఫోన్లు రెండు రెడ్మి ఫోన్లు. లెనోవా లాప్టాప్ ఆపిల్ లాప్టాప్ వివిధ రకాల దేశాల స్టాంపులు స్వాధీనం చేసుకున్నారు. కతోజు అశోక్ పంకూరు గోపాల్ రెడ్డి ఇద్దరినీ అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు..

## పింఛన్లకు అర్హులైన వారి నుంచి ధరఖాస్తులు స్వీకరించాలి



-జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

**వికారాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** పెన్షన్లకు అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. మంగళవారం జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కిందరైతు ఆత్మహత్యకుటుంబాలు, వితంతు పెన్షన్ ప్రతిపాదనలు తదితర అంశాలపై సెర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్ జిల్లా అదనపు కలెక్టర్లు, డిఆర్డిఓ, రెవె న్యూ విభాగాల సంబంధించిన అధికారులతో జూమ్ సమావేశం ద్వారాసూచనలుసలహాలు ఇచ్చారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులు ఉద్దేశించి మాట్లాడుతూ, ఆత్మహత్య చేసుకున్న రైతుకుటుంబాలకు, వృద్ధాప్య పెన్షన్లకు సంబంధించి ఆర్థిక సహాయంపొందేవిధంగాదరఖాస్తుల స్వీకరించి ప్రతిపాదన రూపొందించాలన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వం నుండి పెన్షన్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ నుండి డి, హెచ్ సూపరింటెండెంట్ లు వెంకటేశ్వరి, నేమత్ అలీ, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ మహమూద్ అలీ, డిపిఎం నర్సింలు పాల్గొన్నారు.

### నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం

**శామీర్పేట్, జూన్ 3, ప్రభాతవార్త :** ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో వ్యవసాయ శాఖ, వ్యవసాయ యూనివర్శిటీ ఆధ్వర్యంలో శామీర్పేట్ మండల రైతులకు అధికారులు మంగళవారం వరి విత్తనాలను అందజేశారు. శామీర్పేట మండల పరిధి 15 గ్రామాలల్లోని 45 మంది రైతులకు వరి సాగుకు మూల విత్తనం ఎంటీయూ 1010రకం విత్తనాన్ని అల్యాబాద్ రైతువేదికలో అందించారు. శాస్త్రవేత్త అనూరాధ, ఏఓరమేష్, ఏఈఓ రవి, సుధీర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### వార్డు విభజనలపై అభ్యంతరాలు తెలియజేయాలి

శామీర్పేట్, జూన్ 3, ప్రభాతవార్త : అల్యాబాద్ మున్సిపాలిటీలో వార్డు విభజనలో భాగంగా 20 వార్డుల డ్రాఫ్టను మున్సిపల్ కార్యాలయ నోటీస్ బోర్డులో ప్రకటించారు. డ్రాఫ్ట్ ప్రతిపాదనలపై ఎలాంటి ఆక్షేపనలు ఉన్నా సూచనలు, సలహాలు తెలియజేయాలని అధికారులు కోరారు. ఈ నెల 5 నుండి 11వతేదీలోపల రాత పూర్వకంగా అభ్యంతరాలు తెలియజేయాలని కోరారు.

### కీసరలో "నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం"

కీసర, జూన్3, ప్రభాతవార్త: కీసరలోని రైతు వేదిక వద్ద "నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం" కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్యాఎస్ఈవి కింద ప్రతి గ్రామంలో ముగ్గురు రైతులను ఎంపిక చేసి వారికి నాణ్యమైన మూల విత్తనం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంటియు 1010 రకం 10 కిలోల బ్యాగును పంపిణీ చేయడం జరిగింది. అనంతరం రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని రైతులు విడియో కాన్ఫిడెన్స్ రైతునేస్తం ద్వారా వీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి చంద్రకళ, పిజెజెఏయు వ్యవసాయ శాస్త్రవేత్తశివాణి, ఏడిఏవెంకట్రెడ్డి, మండల వ్యవసాయాధికారి మాధవిలత, ఏఓ క్రిష్ణవేణి, ఏఈఓలు వందన, రాజ్కుమార్, పిఏసిఎస్ చైర్మన్రామిడి ప్రభాకర్రెడ్డి, మార్కెట్కమిటిడైరక్టర్ వేణుగోపాల్, రైతులులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**కీసర, జూన్3, ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని దమ్మాయిగూడ మున్సిపల్ కమీషనర్ నాగమణి అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఇండ్ల లబ్దిదారులతోసమావేశంనిర్వహించారు. ఈసందర్బంగాఆమే మాట్లాడుతూ ఇందిరమ్మఇండ్లలబ్దిదారులుత్వరితగతిన ఇళ్లు నిర్మించు కోవాలనిఅన్నారు మున్సిపల్ మేనేజర్ వెంకటేశం, జూనియర్ అసిస్టెంట్లు, వార్డు అధికారులు పాల్గొన్నారు.

### ప్రమాదవశాత్తు చెరువులో పడి మహిళ మృతి..

**దుద్యాల్, జూన్ 3, ప్రభాతవార్త:** ప్రమాదవశత్తు చెరువులో పడి మహిళా మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కుదురుమల్ల లో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పంతులు సాయమ్మ (49) గత కొంతకాలంగా హైదరాబాద్, ముంబాయి నగరాల్లో కూలి పని చేసుకుంటూ జీవనం సాగించేది. కొన్ని రోజుల క్రితం గ్రామానికి తిరిగి వచ్చిన సాయమ్మ తన తల్లి లేదా కూతురు జ్యోతి ఇంట్లో ఉండేది. గత ఆదివారం సాయంత్రం బహిర్భూమికి వెళ్లిన సమయంలో తీవ్రమైన గాలి, వాన కురిసింది. అదే సమయంలో చెరువులో పడినట్లు గ్రామస్తులు, కూతురు జ్యోతి భావిస్తున్నారు. సమాచారం అందుకున్న ఎస్ఐ యాదగిరి సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కూతురు జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై యాదగిరి తెలిపారు.

### భూసమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు: ఏసీ

**ఘట్కేసర్, జూన్ 3, ప్రభాతవార్త:** భూభారతి చట్టం ద్వారా భూముల సమస్యలుపరిష్కరించేందుకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్రెడ్డి అన్నారు. ఘట్కేసర్ మున్సిపల్ ఎదులాబాద్ పాత గ్రామపంచాయతీ భవనం, ఘట్కేసర్ తహశీల్దార్ కార్యాలయ వరణలో మంగళవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. స్పెషల్ డిప్యూటికలెక్టర్ (భూసేకరణ) మాలతీ ఘట్కేసర్, ఎదులాబాద్లో రెవెన్యూ సదస్సులను పర్యవేక్షించారు. అదనపు కలెక్టర్ విజయేందర్రెడ్డి విచ్చేసి రెవెన్యూ సదస్సుల నిర్వహణను చూసి రైతుల నుంచి ధరఖాస్తుల సీ వ్యకరణ ప్రక్రియను ఆయన పరిశీలించి రెవెన్యూ సిబ్బందికి సూచనలు చేశారు. 138 ధరఖాస్తులు, ఘట్కేసర్లో 45వినతులురాగా వీటిలో మిస్సింగ్ సర్వేనంబర్లు, విస్తీర్ణంలో సవరణలు, నిషేధిత జాబితా (పీఓబీ) నుంచి తొలగింపు, డిజిటల్సంతకంఎండింగ్, వారసత్వమార్పిడి, మ్యుటేషన్కోసం రైతులు వినతిపత్రాలు అందజేశారు. ో తహశీల్దార్ డిఎస్. రజిని, నాయబ్ తహశీల్దార్ టి. రాజేందర్, గిర్దావర్లు సాయిరాం, కావ్య, సీనియర్ అసిస్టెంట్ ఆదిత్య, సిబ్బంది పాల్గొన్నారు. .

### రైతు వేదికలో విత్తనాల పంపిణీ..

**దుద్యాల్, జూన్ 3, ప్రభాతవార్త:** మండలంలోని ప్రతి రెవె న్యూ గ్రామానికి ముగ్గురు చొప్పున 36 మంది రైతులకు క్వాలిటీ విత్తనాల ు పంపిణీ చేసినట్లు వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏరువాక రీసెర్చ్ సెంటర్ శాస్త్రవేత్త పరిమళ, వ్యవసాయ అధికారి నాగరాజు విత్తనాల ు పంపిణీ చేశారు. వరి 15048 రకం, కందులు ఆశ రకం, జోవర్ పివైపిఎస్ 2 రకాల ు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ ఆకారం వేణుగోపాల్, ఏఈవోలు రేణుక, భావన, జ్యోతి, మాణిక్యేశ్వరి మాజీ సర్పంచ్ ఖాజ, పిఏసిఎస్ డైరెక్టర్ ఖలీల్, రైతులు పాల్గొన్నారు.

# భూ భారతి రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి



రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్జైన్

-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్3, ప్రభాతవార్త:** రైతులు భూభారతిరెవె న్యూసదస్సుల ు సద్వినియోగం చేసుకోవాలనిజిల్లాకలెక్టర్ ప్రతీక్జైన్ తెలిపారు. మంగళవారంవికారాబాద్మండల, మున్సిపల్ పరిధిలోని ఎర్రవల్లి, ఆలంపల్లిలలో నిర్వహించిన భూభారతి రెవె న్యూ సదస్సుల ను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రెవె న్యూ సదస్సులో వచ్చినదరఖాస్తుల వివరాల ుకలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టం ద్వారా రైతులకు కావాల్సిన సేవల ు అందించాలని కలెక్టర్ సూచించారు.

సాదా బైనామా, పిఓపి, భూ విస్తీర్ణంలో మార్పులు, చేర్పులు, పాసుల పుస్తకాల అందజేతతదితర అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించి సమస్యల పరిష్కార దిశగా రెవె న్యూ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సాధించాలని కలెక్టర్ సూచించారు. రెవె న్యూసదస్సులో వచ్చిన అర్జీల నమోదు రిజిస్టర్ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం పెండ్లిమడుగు గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల వివరాల ు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారల ఇండ్ల నిర్మాణాలు చేపట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడి చెల్లింపులపై ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ తో పాటు అదనపు జిల్లా కలెక్టర్ లింగ్యా నాయక్, ఆర్డిఓ వాసు చంద్ర, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, రెవె న్యూ సిబ్బంది పాల్గొన్నారు.

### భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్3, ప్రభాతవార్త:** భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లాఅదనపు కలెక్టర్ విజయెందర్రెడ్డి కోరారు. జిల్లావ్యాప్తంగానిర్వహిస్తున్నరెవెన్యూ సదస్సులలో భాగంగా మంగళవారం ఘట్కేసర్ మండలంలోని ఎదులాబాద్, మార్ఖాతిగూడ, శామీర్పేట్ మండలంలోని పోతాయిపల్లి గ్రామాలలో వార్డు కార్యాలయంలో భూ భారతి రెవెన్యూ సదస్సులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులు ఏ విదంగా ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నారని అక్కడి తహశీల్దార్ను, రెవెన్యూ సిబ్బందిని అడిగితెలుసుకున్నారు. అర్జీలను నిర్దేశిత కోడ్లలోనమోద చేయాలని రైతులకు సంబందిత డాక్యూమెంట్లనుజతచేయాలనితెలియ జేయాలన్నారు. అర్జీదారులతో సౌమ్యంగా వ్యవహ రించాలని చొరవ తీసుకుని వారికి అవసరమైన సలహలు, సూచనలు అందించాలన్నారు. సదస్సులో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే ఆన్లైన్లో నమోదు చేయాలని సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు ఆయన సూచించారు. ఈ సదస్సుల ద్వారా రెవెన్యూ రికార్డులను సక్రమంగా నిర్వహించుటకు అవకాశం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు.

రైతుల సమస్యలను పరిష్కారంలో ఎలాంటి ఆలస్యం చేయకుండా వెనువెంటనే పరిష్కరించి రైతులకు ప్రభుత్వంపై భరోసా కల్పించి వారి ఆత్మవిశ్వాసం పెంపొందించాలన్నారు. భూ భారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణప్రాముఖ్యతగురించిరైతులకు వివరించాలన్నారు. తహశీల్దార్లు రజిని, యాదగిరిరెడ్డి, డిప్యూటి తహశీల్దార్ భాస్కర్, ఆర్ఐలు కావ్య, సాయిరాం, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రెవెన్యూసదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**మేడ్చల్, జూన్ 3. ప్రభాతవార్త :** రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకుని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్రెడ్డి అన్నారు. మేడ్చల్ రెవెన్యూ మండల పరిధిలోని మునీరాబాద్, కోనాయిపల్లి గ్రామాల్లో మంగళవారం భూ భారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించగా మునీరాబాద్లో నిర్వహించిన సదస్సును ఆర్డీవో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రజలు భూసమస్యలతో పడుతున్న ఇబ్బందులనుతొలగించాలని రాష్ట్రప్రభుత్వంఈరెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నదని తెలిపారు.

గ్రామాల వారిగ నిర్వహిస్తున్న ఈ సదస్సులను ప్రజలు సద్వినియోగంచేసుకోవాలని, అధికారులు కూడ సక్రమంగా నిర్వహించాలని సూచించారు. డీఏవో సుజాత, ఇంచార్జ్ తహసీల్దార్ సునీల్ కుమార్, సిబ్బంది, నాయకులు, రైతులు పాల్గొన్నారు.





## పేదలకు గూడు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం

షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**కొందుర్గు, ప్రభాతవార్త, (జూన్3) :** ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లు కట్టించి వారికి గూడు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్, షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా డీసీసీబీ చైర్మన్ మామిళ్ల విష్ణువర్ధన్ రెడ్డితో కలిసి ఆయన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన వేదికపై ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్దిదారులకు ఆయన మంజూరు పత్రాలను అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుపేదలందరికీ అర్హులైన వారికి తొలి విడతలో మంజూరు చేశారని, ఆ ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందని కొనియాడారు. ఆనాడైనా ఈనాడు అయినా పేదల గురించి ఆలోచించి ఇళ్లు కట్టించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన గుర్తుచేశారు. తనను నియోజకవర్గ ప్రజలు ఆదరించి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని, అందుకు గాను అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందించి వారి రుణం తీర్చుకుంటానని అన్నారు. లబ్దిదారులు ఇండ్లను నాణ్యతగా నిర్మించుకొని ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చాలని సూచించారు. వివిధ పార్టీల నాయకులు చెప్పే మాటలను విని ప్రజలు మోసపోవద్దని, మోసపోతే ఆగమవుతారని ఆయన అన్నారు. తొలి విడతలోనే 80 ఇండ్లు మంజూరు చేశానని, అవసరమైతే మరిన్ని ఇండ్లను ఇస్తానని హామీ ఇచ్చారు. పార్టీలకతీతంగా అర్హులను గుర్తించి తప్పక ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో కొందుర్గు మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్ కుమార్, ఎంపీడీవో లక్ష్మీ అనురాధ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ బాబర్ అలీఖాన్, నాయకులు సయ్యద్ సాదిక్, కందుకముల రాములు గౌడ్, కావలి యాదయ్య, కెకె కృష్ణ, మంగులాల్, బొరిగె నరేందర్, పురుషోత్తం రెడ్డి, ఫయ్యూమ్, బ్యాగరి రవీందర్, చేవెళ్ల కృష్ణయ్య, జితేందర్ రెడ్డి, రాయకంటి రామస్వామి, భీమారం మానయ్య, బండమీది పెంటయ్య, అనిల్ గౌడ్, జంగయ్య, దామోదర్ రెడ్డి, బోయ కృష్ణ, వీరముల్లా సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతో విద్యారంగ పరిరక్షణ

టిఎస్యూటిఎఫ్జిల్లాకార్యదర్శిఎన్.నర్సింహులు

టీఎస్యూటీఎఫ్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాలు...




**షాద్నగర్ రూరల్, జూన్ 3, (ప్రభాత వార్త) :** టీఎస్యూటీఎఫ్ తెలంగాణ రాష్ట్ర, జిల్లా కమిటీల పిలుపు మేరకు ఫరూఖ్నగర్ మండల పరిధిలోని మహాల్ ఎలికట్ట, రంగంపల్లి, పీర్లగూడ, దొంతికుంట తాండ గ్రామాల్లో టీఎస్యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి నర్సిములు ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేడు విద్యారంగం పూర్వ ప్రాథమిక విద్య నుంచి విశ్వవిద్యాలయం వరకు గుత్త పెట్టుబడిదారుల చేతుల్లోకి వెళ్లిందని, వవారు విద్యను వ్యాపారం చేస్తూ అంగడి సరుకుగా మార్చేశారని ఆయన అన్నారు. ఫలితంగా విద్యలో అంతరాలు ఏర్పాడ్డాయని, ఉన్న వాడికి ఉన్నతమైన చదువు లేనివాడికి ఉత్త చదువు అన్న చందంగా మారిందన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన విద్య అందని ద్రాక్షగా మారిందని, ప్రైవేటు, కార్పోరేట్ విద్యను కొనలేక నేటి కాలానికి అవసరమైన విద్యకు నోచుకోలేకపోతున్నారన్నారు. ఇలాంటి సందర్భంలో ప్రజలు విద్యను ప్రభుత్వ రంగంలోనే నాణ్యమైన, సమానమైన ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విలువల విద్య బోధించబడుతున్నదని, సమాజానికి ఉపయోగపడే పౌరులను తయారు చేస్తుందని, అందువల్ల ప్రభుత్వ విద్యా రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రజలు ప్రభుత్వాలు కలిసి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు వలిగి కృష్ణ, మండల కార్యవర్గ సభ్యులు శివరాములు, కేశంపేట మండల ఉపాధ్యక్షులు వినిత్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పుష్ప, నాగమణి, గౌతమీ, శివరాములు తదితరులు పాల్గొన్నారు.

## గోశాలభూములపై కలెక్టర్ను నిలదీసిన ఎన్కెపల్లిదళితులు

ఎమ్మెల్యే యాదయ్య మాకు సత్వర న్యాయం చేయాలని డిమాండ్



**మొయినాబాద్, జూన్ 3, ప్రభాతవార్త :** నాడు కాంగ్రెస్ ప్రభుత్వం భూమిలేని దళితులకు భూమి ఇచ్చింది, నేడు కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం మా భూములను గుంజుకుంటుందని, మేము కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లువేసి అధికారంలోకి తెస్తే మాభూములకు పట్టాలు ఇస్తుందని అనుకున్నాం, కాని మా దళితుల భూములు గుంజి గోశాలకు ఇస్తుందని అనుకోలేదని దళితులు వాపోయారు. రంగారెడ్డి జిల్లా, చేవెళ్ళ నియోజకవర్గంలోని మొయినాబాద్ మున్సిపాలిటిలో ఉన్న ఎన్కెపల్లి గ్రామ రెవెన్యూ సర్వే నెం 180 లో ఉన్న ప్రభుత్వ భూమిని రాష్ట్ర ప్రభుత్వం గోషాలకు కేటాయించిందని, 99 ఎకరాల 12 గుంటల భూమిని మంగళవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ పరిశీలించడానికి రెవెన్యు అధికారులు, ఆర్డీవో, చంద్రకళ, తహసీల్దార్ గౌతమ్ కుమార్లతో ఎన్కెపల్లిలో భూమిని పరిశీలించారు, ఎన్నో ఏళ్ళ నుండి సాగుచేస్తున్న, ఎస్సీ, ఎస్టీ, బీసీలు మాత్రం అట్టి భూమికి చారన కాడినుండి శిస్తులు కట్టినం, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మాకు పట్టాలు ఇస్తుందని ఆశించామని, కాని మా నోటికాడి కూడును లాక్కుంటుందని అనుకోలేదని, ఎన్కెపల్లి గ్రామంలోని దళితుల గోస రంగారెడ్డిజిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తో మాకు న్యాయం ప్రాదేయపడ్డారు.

జిల్లా కలెక్టర్ ఎన్కెపల్లి దళితులతో మాట్లాడుతూ మీకు న్యాయం జరగాలనే నేను చూస్తాను, మీరు నష్టపోకుండా మీతో చర్చలు జరపడానికే వచ్చాను, ఇప్పుడు చర్చలు జరిగేంతవరకు భూములు దున్నోద్దని కలెక్టర్ దళితులను కోరారు, రైతులు మేము ఇప్పటికే దున్ని పంటలు కూడ వేసాము, మాకు న్యాయం చేసేంతవరకు మా భూములు మేము దున్నుతామన్నారు, మాకు న్యాయం చేయాలని తాతల, ముత్తాతల నుండి సర్వే నెం 180లో 99ఎకరాల 12 గుంటల భూమిని దున్నుతున్నాము, భూమిలేని దళితులకు అప్పటి ప్రభుత్వాలు ఇస్తేనే మేము సాగు భూమిచేసి దున్ని జీవనం సాగిస్తున్నామని కలెక్టర్కు మొరపెట్టుకున్నారు. సర్వే నెం 180లో సాగుచేస్తున్న దళితులకు ఇంకా ఎక్కడైనా ఒక్క గుంట భూమిలేదని, మాకు సరైన న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని ప్రాదేయపడ్డారు.

ఎచ్ఎండిఎలో భూములను పట్టాలు ఇచ్చే వీలు లేదని, మీరు 3 గంటలకు ఆర్డీవో, ఎమ్మార్వోలతో చర్చించడండి, మీకు, అన్యాయం చేయాలని ఎవరికి ఉండదు, మీకు న్యాయం జరిగేలా చూస్తామని వారికి హమి ఇచ్చారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య మాకు సరైన న్యాయం నీవు చేయకపోతే మాకు ఇంకా దిక్కులేనివారమౌతాము, ఎమ్మెల్యేగా మీరు చొరవతీసుకోని మాకు ప్రభుత్వం ద్వారానా, లేదా, గోశాల భూముల వివాదంలో మాకు న్యాయం చేయించాలని ఎన్కెపల్లి దళిత రైతులు వేడుకుంటున్నారు, జిల్లా కలెక్టర్ మాకు సరైనా న్యాయం చేయండి, గోశాల వస్తే మాకు ఏవిధంగా మాకు న్యాయం జరుగుతుందో చెప్పాలని కోరారు. ఏ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినా అన్యాయం మాత్రం దళితులకు జీవనాదారంగా సాగుచేస్తున్న భూములే ప్రభుత్వాలకు దొరుకుతాయని, ఇంకా ఎన్నో గ్రామాల్లో ఉన్న ప్రభుత్వం భూములు కానరావని ఆవేదన వ్యక్తం చేశారు, బుదవారం 3గంటలకు చేవెళ్ల ఆర్డీవో చంద్రకళతో చర్చలు జరుపడానికి గ్రామ దళిత రైతులు సిద్దంగా ఉన్నామని, ఈ చర్చకు ఎమ్మెల్యే కాలే యాదయ్య కూడ హజరయితే మాకు ఏమైనా న్యాయం జరుగుతుందని ఆశీస్తున్నారు, ఈ కార్యాక్రమంలో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డితో పాటు ఆర్డీవో, ఎమ్మార్వో, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు,

## భూభారతి శాశ్వత పరిష్కారం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**జిల్లేడు చౌదరి గూడెం, జూన్ 3, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని , దీని ద్వారాభూసమస్యలు శాశ్వతంగా పరిష్కరించడతాయని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం జిల్లేడు చౌదరగూడ మండలంలోని వనంపల్లి, తూంపల్లి గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ ద్వారా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. కొన్ని సంవత్సరాల నుండి లేని సమస్యలు ధరణి ద్వారా తలేత్తాయని ఆయన పేర్కొన్నారు. రెవిన్యూ సదస్సులో ఆయా గ్రామాల రైతులు అధికారులకు పలు సమస్యలతో కూడిన అర్జీలను సమర్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అన్నదాతలకు అండగా నిలుస్తుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం రైతులకు ఇబ్బంది కలగకుండా చూసేందుకు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించే విధంగా కృషి చేస్తుందని ఆయన అన్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తమ గ్రామాలకు వచ్చిన అధికారులకు సహకరించి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ జగదీశ్వర్, పిఏసిఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రం పల్లి రాజు, సయ్యద్ సాదిక్, మంగులాల్ నాయక్, రామచంద్రయ్య ,తదితరులు ఉన్నారు


రైతుల నుంచి ధరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్‌డిఓ పాండు

## భూ భారతితో దీర్ఘకాల సమస్యలకు ఫుల్‌స్టాఫ్

### -రెవెన్యూ సదస్సులో ఆర్‌డిఓ పాండు

**పుల్‌కల్, జూన్ 3, ప్రభాతవార్త:** భూ భారతి చట్టంతో దీర్ఘకాలంగా నెల కొన్న సమస్యలకు ఫుల్‌స్టాప్ పడుతుందని అందోలు-జోగిపేట ఆర్‌డిఓ పాండు అన్నారు. మంగళవారం పుల్‌కల్ మండలపరిధిలోని రాయిపహాడ్, చౌటకూరు మండల పరిధిలోని చక్రియాల గ్రామాల్లో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో ఆర్‌డిఓ పాల్గొని రైతుల నుంచి ధరఖాస్తులను స్వీకరించి రైతులకు పలు సూచలను చేశారు. పట్టా, ఇనాం, లావుణీ, సీలింగ్, ప్రభుత్వ భూదాన్, పోడు భూములకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న రైతులు ధరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. భూమి సంక్రమించిన విధానంలో వారసత్వం, సాద బైనామ కొనుగోలు, రిజిస్టర్ కొనుగోలు, దానం, బహుమతి, ఓఆర్సీ, అసైన్‌మెంట్, కోర్టు ఉత్తర్వులు, 38-ఇ లాంటి వివరాలను పొందుపర్చాలని సూచించారు. అనేక రోజులుగా సవస్యలు పరిష్కారం కాకపోవడంతో రైతులు అవస్థలు పడ్డారని, భూ భారతితో ఆ సమస్యలు పటాపంచలు అవుతాయన్నారు. 11వ తేదీ వరకు జరిగే రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్‌డిఓ పాండు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్‌లు సంధ్యారాణి, కృష్ణ, అనుదీప్, సతీస్, సిబ్బంది మాధవి, మనోహర్, లక్ష్మణ్, నవీన్, నర్సింలు పాల్గొన్నారు.

## భూ భారతితో సమస్యలు పరిష్కారం

**మునిపల్లి, జూన్ 3(ప్రభాతవార్త):** భూ భారతి పోర్టల్‌తో పెండంగ్‌లో వున్న సమస్యలు పరిష్కారం అవుతాయని మండల తహసీల్దార్ గంగా భవాని, మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మునిపల్లి మండలంలోని అంతారం, అల్లాపూర్‌లలో రెవెన్యూ సదస్సులు జరిగాయి. అల్లాపూర్‌లో వారు మాట్లాడుతూ ధరణిలో తలెత్తిన సమస్యలు పరిష్కారానికై రైతులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అల్లాపూర్‌కు చెందిన మాణిక్యం సర్వే నెంబర్ 30లో గల తన పట్టా భూమి ప్రభుత్వ భూమిగా తప్పుగా పడిందని తహసిల్దారుకు ఫిర్యాదు చేశారు. 92 సర్వే నెంబరులో గల సీలింగ్ భూమిని ప్రభుత్వ భూమిగా చూపడంతతో ఫౌతి చేయడానికి ఇబ్బందులు ఎదురౌవుతున్నట్టు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సతీష్, మాజీ ఎంపిపి రాంరెడ్డి, నాయకులు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

**జూన్ 20 వరకు రెవెన్యూ సదస్సులు**

నేటినుంచి జూన్ 26వరకు మునిపల్లి మండలంలో రెవెన్యూ సదస్సులు జరుగుతాయని తహసీల్దార్ గంగాభవాని తెలిపారు. ఈ నెల 4న బోడిశెట్టి పల్లి, బోడపల్లి, 5న చిన్నచెల్మెడ, తక్కెడపల్లి, 6న గొర్రెగట్టు, పొల్కం పల్లి, 9న ఇబ్రహింపూర్, హైద్లాపూర్, 10న మన్‌సాన్‌ఎపల్లి, కల్లపల్లి బేలూర్, 11న బుసారెడ్డిపల్లి, మొగ్దుంపల్లి, 12న చెల్మెడకలాన్, బుధేరా, 13న పెద్దగోప్లారం, గార్లపల్లి, 16న ఖమ్మంపల్లి, కంకోల్, 17న లోనికలాన్, లింగంపల్లి, 18న లోనిఖుర్దు, మక్తక్యాసారం, 19న మేలాసంగెం, మల్లి ఖార్జునపల్లి, 20న తాటిపల్లి, మునిపల్లిలో గ్రామసభలు జరుగుతాయని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## బిఆర్ఎస్ ఫ్లెక్సీలను తొలగించడం సరికాదు


బిఆర్ఎస్ ఫ్లెక్సీలు, జండాలను తొలగించిన దృశ్యం

**రామచంద్రాపురం, జూన్ 3, ప్రభాతవార్త:** మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకుని నగరంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు రాత్రికి రాత్రే తొలగించడం సరికాదని పటాన్‌చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ కో-ఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఆదర్శ్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం, పిసిసి చీఫ్, కాంగ్రెస్ నేతల ఫ్లెక్సీలు నెలల తరబడి ఉన్నా పట్టించుకోని ప్రభుత్వం హరీష్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కటౌట్‌లను ఒక్క రోజులోనే తొలగించడం రాజకీయ కక్ష సాధింపుచర్యగా అభివర్ణించారు. నీచమైన రాజకీయాలు మానుకోవాలని కాంగ్రెస్‌కు హితవుపలికారు. అధికారపక్షం అడుగులకు మడుగులొత్తు తున్న అధికారులు తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. రానున్న మూడేళ్లలో బిఆర్ఎస్ అధికారంలోకి రావడం తథ్యమని ఆదర్శ్‌రెడ్డి పేర్కొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే భూభారతి చట్టం: తహసీల్దార్


పులుకుర్తిలో రెవిన్యూ సదస్సు నిర్వహిస్తున్న దృశ్యం

**మనూర్, జూన్ 3, ప్రభాతవార్త:** భూ సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని తహసీల్దార్ అనిత అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పులుకుర్తిలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్బంగా తహసీల్దార్ అనిత మాట్లాడుతూ రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ జైపాల్, రికార్డు అసిస్టెంట్ ఆపరేటర్ విఠల్ రెడ్డి, కాంగ్రెస్‌నేతలు పోతుల మహిపాల్‌రెడ్డి, ప్రశాంత్‌పాటిల్, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శ్రీకారం

**మనూర్, జూన్ 3, ప్రభాతవార్త:** మండలపరిధిలోని బెల్లాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మంగళవారం భూమి పూజ నిర్వహించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పేదల పార్టీ అని, పేదల సంక్షేమానికి (6 కిలోలు సన్నబియ్యం, 200 యూనిట్ల విద్యుత్ సరఫరా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలెండర్) పథకాలను అమలు చేస్తున్నామన్నారు. గతంలో కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యేలు పి.కిష్టారెడ్డి, సురేష్ కుమార్ శెట్కార్‌ల హయాంలోనే తండాలలో, గ్రామాల్లోని పేదలకు ఇండ్లు మంజూరు చేయించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిడిఓ, గృహ నిర్మాణ శాఖ ఏఈ, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసి సభ్యులు నాయకులు దిగంబర్‌రెడ్డి, బ్రహ్మనందరెడ్డి, దత్తు గోండా తదితరులు పాల్గొన్నారు.


ఎంఎన్ఆర్ పి-2: బొల్లాపూర్‌లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శ్రీకారం

# రైతులకు న్యాయం చేయండి

**గుమ్మడిదల జూన్ 3(ప్రభాతవార్త) :** గుమ్మడిదల మండలానికి చెందిన రైతులుకు భూముల విషయంలో న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతిని మంగళవారం కలిశారు. చట్టప్రకారం అందాల్సిన నష్టపరిహారాన్ని తక్షణమే ఇవ్వాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్ 109లో ఉన్న అసైన్ భూములను ప్రభుత్వం ఐటీ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు కేటాయించడంతో రైతులు తమ జీవనాధారం కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనేపథ్యంలో బాధిత రైతులు సోమవారం చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావును కలిసి సమస్యను వివరించారు. రైతుల సమస్యను తెలుసుకున్న హరీష్‌రావు, కలెక్టర్ వల్లూరు క్రాంతిని ఫోన్ ద్వారా సంప్రదించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంగళవారం గోవర్ధన్ రెడ్డి నేతృత్వంలో రైతుల బృందం కలెక్టర్‌ను ప్రత్యక్షంగా కలుసుకుని తమ బాధలు వివరించారు. చట్టప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని, తమ భూములు జీవనాధారమని, ప్రభుత్వం తక్షణమే పరిహారం ప్రకటించాలని కోరారు. రైతుల వినతులను గమనించిన కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఆర్డీవో రవీందర్‌రెడ్డి, వారి సమస్యను పరిశీలించి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు బాధిత రైతులకు తెలిపారు. ప్రభుత్వం ఈ విషయంపై సానుకూలంగా స్పందించాలని రైతులు కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి, మంద భాస్కర్‌రెడ్డి, సూర్యనారాయణ అంజనేయులుయాదవ్, చంద్రారెడ్డి, రైతులు నారాయణయాదవ్, మోహన్, మల్లేష్, బీరప్ప, బాషయ్య, రవీందర్, యాదవ్ కిషన్, సత్యనారాయణ, పెంటయ్య, రైతులు పాల్గొన్నారు.




రైతుకు చెక్కును అందిస్తున్న పిఎసిఎస్ చైర్మెన్ బాదె చంద్రం

## ఇద్దరు రైతులకు రూ. 21 లక్షలు మంజూరు

**రామాయంపేట, జూన్ 3, ప్రభాతవార్త:** రామాయంపేట సహకార సంఘం నుండి అక్కన్నపేట గ్రామానికి చెందిన బక్కన్నగారి యాదగిరి, సుతార్ పల్లి గ్రామానికి చెందిన రైతు రాగి యాదగిరిలకు 21 లక్షల రూపాయల లోనును అధికారులు మంజూరు చేశారు. రామాయంపేట పీఏసిఎస్ చైర్మన్ బాధే చంద్రం ఇద్దరు రైతులకు చెక్కులను అందజేశారు.. ఈ సందర్భంగా చంద్రం మాట్లాడుతూ ప్రభుత్వం అందజేసే రుణాలను రైతులు సద్వినియోగపరుచుకోవాలన్నారు. రైతు నేస్తం పథకం కింద అక్కన్నపేట గ్రామానికి చెందిన రైతు బక్కన్నగారి యాదగిరికి రూ. 12 లక్షలు, సుతార్‌పల్లి గ్రామానికి చెందిన రాగి యాదగిరికి 9 లక్షల రూపాయల లోనును అధికారులు మంజూరు చేయగా చైర్మన్ వారికి చెక్కులను అందజేశారు. రైతులకు భూమి డెవలప్ చేసుకోవడానికి ఈ స్కీమ్ ద్వారా లోన్స్ ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈవో పుట్టి నరసింహులు, సంఘం డైరెక్టర్ పరుపాటి సుధాకర్ రెడ్డి, కొండల్ రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారమే ధ్యేయం : ఆర్డీవో


రెవెన్యూ సదస్సులో దరఖాస్తులను పరిశీలిస్తున్న ఆర్డీవో రమాదేవి

**చిన్నశంకరంపేట, జూన్ 3, ప్రభాతవార్త:** ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ సదస్సులు ఉపయోగించుకుని పట్టాదారు భూ సమస్యలు పరిష్కరించుకోవాలని మెదక్ ఆర్డీవో రమాదేవి అన్నారు. మంగళవారం మండల పరిధి అంబాజీపేటలో నిర్వహించిన భూ భారతి గ్రామ రెవెన్యూ సదస్సును ఆమె సందర్శించి రైతలనుండి వచ్చిన ధరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూసమస్యలు ఎవైనా ఉంటే ఆ భూమికి సంబంధించిన పత్రాలను జతచేసి గ్రామ రెవెన్యూ సదస్సులో దఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతులు తమ భూ సమస్యలపై ధరఖాస్తులో అందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మన్నన్, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**హవేలీఘణపూర్, జూన్ 3, ప్రభాతవార్త :** భూభారతి చట్టంవల్ల భూ సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని మెదక్ ఆర్డీవో రమాదేవి తెలిపారు. మంగళవారం హవేలీఘన్పూర్ మండలం లింగ్‌సాన్‌పల్లి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సును ఆర్డీవో రమాదేవి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజల భూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసమే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారని తెలిపారు. సదస్సులో కలెక్టర్ భూభారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేహా లను నివృత్తి చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సింధురేణుక, గిర్దావర్‌అబేద్, మండల సర్వేయర్ రమేష్‌గౌడ్, రికార్డు అసిస్టెంట్ నర్సింలు, సిబ్బంది పాల్గొన్నారు.

## శివ్వంపేట మండలంలో రెవెన్యూ సదస్సులు

**శివ్వంపేట, జూన్ 3(ప్రభాతవార్త):** మండలంలోని శభాష్‌పల్లి, మగ్దుంపూర్ గ్రామాలలో మంగళవారం రెవెన్యూ అధికారులు భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. మగ్దుంపూర్‌లో నిర్వహించిన రెవెన్యూ సదస్సును ఆర్డీవో మహిపాల్‌రెడ్డి సందర్శించి రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో తహసిల్దార్ కమలాద్రి, ఆర్ఐ కిషన్, రెవెన్యూ సిబ్బంది దుర్గేష్ పాల్గొన్నారు.

## మద్దికుంటలో నాణ్యమైన విత్తనాల పంపిణీ

**సదాశివపేట, జూన్ 3, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మద్దికుంట గ్రామంలోని రైతు వేదికలో మంగళవారం నాణ్యమైన విత్తనాలను (వరి, కంది )పంపిణీ చేశారు. విత్తనాలు అందుకున్న రైతులు పంటను సాగు చేసి తమ గ్రామంలోని రైతులకు వాటిని అందించాల్సి ఉంటుందని, పంట సాగు సమయంలో వ్యవసాయ అధికారుల పంటను పరిశీలించి అధిక దిగుబడికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరిస్తారని మండల వ్యవసాయ అధికారి సూచించారు. కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడిల రామ్‌రెడ్డి, జిల్లా జై డైరెక్టర్ శివప్రసాద్, ఏడి వెంకటలక్ష్మి, ఏఈఓ రమేష్, శాస్త్రవేత్త, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.


జిహెచ్‌ఎంసి జోనల్ కమిషనర్ తో సమావేశమైన ఎమ్మెల్యే జీఎంఆర్

## డివిజన్ల అభివృద్ధికి నిధులు కేటాయించండి : ఎమ్మెల్యే

**పటాన్ చెరు, జూన్ 3, ప్రభాతవార్త:** బల్దియా పరిధిలోని భారతీనగర్, పటాన్‌చెరు, రామచంద్రాపురం డివిజన్ల పరిధిలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలలో మౌలిక వసతులు, అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు కేటాయించాలని, నూతన పారిశుద్ధ్య వాహనాలు పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు సహకారం అందించాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ ను పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. మంగళవారం శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ హేమంత్ తో ఎమ్మెల్యే జీఎంఆర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మూడు డివిజన్ల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు, పెండింగ్ పనులపై చర్చించారు. పారిశుద్ధ విభాగంలో దీర్ఘకాలంగా సెలవులో ఉన్న ఉద్యోగులు, చనిపోయిన వారి స్థానాల్లో నూతన ఉద్యోగులను నియమించాలని కోరారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలో నిర్మిస్తున్న ఆడిటోరియం, కమ్యూనిటీ హాల్స్, వార్డ్ ఆఫీస్ నిర్మాణ పనులు చాలా రోజులుగా నిలిచిపోయాయని, వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆడిటోరియం, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణ పూర్తయితే ప్రభుత్వ ప్రైవేటు కార్యక్రమాలకు ఆధునిక వసతులతో కూడిన భవనం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. పారిశుద్ధ్య విభాగంలో వాహనాల కొరత మూలంగా చెత్త సేకరణ ఇబ్బందిగా మారుతోందని, వెంటనే నూతన వాహనాలతోపాటు మినీ టిప్పర్లు, నిచ్చెనులతో కూడిన వాహనాలను కేటాయించాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ హేమంత్ అతి త్వరలో సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ సురేష్, ఎస్ఈ శంకర్ నాయక్, డిఈ నరేందర్, దేవేందర్, ఏఈ శివ, తదితరులు పాల్గొన్నారు.

**అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు...**

**పటాన్‌చెరు, జూన్ 3, ప్రభాతవార్త:** పేదలకు సొంతింటి కలను సాకారం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. జిన్నారంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఐదు లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన మోడల్‌హౌస్‌ను మంగళవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ సి.అంజిరెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సొంతింటిని నిర్మించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకున్నప్పుడే ఇందిరమ్మ ఇళ్ల పథకం విజయవంతం అవుతుందన్నారు. పూర్తి పారదర్శకతతో రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడతలో నియోజకవర్గానికి 3500 మంజూరు కావడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఇల్లు మంజూరు అవుతాయని తెలిపారు. నూతన టెక్నాలజీతో అత్యంత తక్కువ ఖర్చుతో అన్ని సదుపాయాలతో ఇంటిని నిర్మించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, ఎంపీడీవో అరుణరెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశానికి ఆదర్శం భూ భారతి చట్టం : శేషారెడ్డి

**అల్లాదుర్గం, జూన్ 3, ప్రభాతవార్త:** భూ భారతి చట్టం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి అన్నారు. మంగళవారం ముప్పారం గ్రామంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో శేషారెడ్డి పాల్గొని ప్రసంగించారు. గ్రామాల్లో నిర్వహించే రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ధరఖాస్తు చేసుకున్న ప్రతి రైతు సమస్యలు శాశ్వతంగా పరిష్కారం అవుతాయన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుభాష్‌రావు దేశ్‌పాండే, ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బసన్నగారి ఆరాం, ముప్పారం గ్రామ అధ్యక్షులు విఠల్‌రెడ్డి, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ జైపాల్, నాయకులు విఠల్, దుర్గయ్య, నాగరాజు, తుకారాం, రెవిన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.


దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్ మల్లయ్య


మాట్లాడుతున్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి

## బాగారెడ్డి సేవలు ఎనలేనివి : ఎమ్మెల్యే

**జహీరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** జహీరాబాద్ ప్రాంతానికి మాజీ మంత్రి స్వర్గీయ ఎం.బాగారెడ్డి చేసిన సేవలు ఎనలేనివని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం జహీరాబాద్‌లో బాగారెడ్డి 21వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. బాగారెడ్డి మాజీ మంత్రిగా, ఎంపిగా జహీరాబాద్, నారాయణఖేడ్ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు కలకాలం గుర్తిండి పోతాయన్నారు. కార్యక్రమంలో బాగారెడ్డి తనయులు, డిసిసిబి మాజీ చైర్మన్ ఎం.జైపాల్‌రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై.నరోత్తం, గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి.అంజయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, నాయకులు రాజేశ్వర్, సిద్దన్న పాటిల్, పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, పి.రామలింగారెడ్డి, శశికాంత్‌పాటిల్, వైద్యనాథ్, నాగారం అడవిరెడ్డి, సదుద్దీన్ గౌరీ, గొల్ల భాస్కర్, నౌబాద్ జగన్, అప్సర్‌దిల్‌దార్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్వర్గీయ బాగారెడ్డి చిత్రపటానికి పూలమలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు : ఆర్డీవో


రైతుల నుంచి ధరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్‌డిఓ అశోకన చక్రవర్తి

**నాగల్‌గిద్ద, జూన్ 3, ప్రభాతవార్త:** భూ సమస్యలను పరిష్కరించేందుకు భూ భారతి రెవెన్యూ సదస్సును నిర్వహిస్తున్నట్లు, దీనిని సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆర్‌డిఓ అశోక్‌చక్రవర్తి అన్నారు. మంగళవారం నాగల్‌గిద్దలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో రైతులు అందచేసిన దరఖాస్తులను ఆర్‌డిఓ స్వీకరించి రైతులకు పలు సూచనలు చేశారు. సదస్సులో 9 దరఖాస్తులు వచ్చినట్లు ఇంచార్జి తహసీల్దార్ శివకృష్ణ తెలిపారు.

## 108 అంబులెన్స్‌ను జిల్లా మేనేజర్ తనిఖీ

**సిర్గాపూర్, జూన్ 3, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో 108 అంబులెన్స్‌ను మంగళవారం జిల్లా ప్రోగ్రాం మేనేజర్‌జాన్ షహీద్, ఈఎంఈ హుస్సేన్‌లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంబెలెన్స్‌లోని ఎమర్జెన్సీ మెడిసిన్‌లు, గడువు ముగిసిన స్టాక్‌లను పరిశీలించారు. మండల ప్రజలు 108 సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఈఎంటి గురప్ప, పైలట్ అశోక్‌లు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాల పంపిణీ

**కంది, జూన్ 3, ప్రభాతవార్త:** మండలంలోని ప్రతి గ్రామానికి చెందిన ముగ్గురు రైతులకు మంగళవారం నాణ్యమైన విత్తనాలు అందచేశారు. జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ సంయుక్తంగా కందిలోని రైతువేదికలో నిర్వహించిన కార్యక్రమాల్లో గ్రామాల్లో ఎంపిక చేసిన ముగ్గురు రైతులకు విత్తనాలు(సన్నరకం వరి, కంది లేదా పెసర) అందచేశారు. విత్తనాలు అందుకున్న రైతులు పంటను సాగు చేసి తిరిగి ఆ విత్తనాలను తోటి రైతులకు అందచేయాల్సి ఉంటుంది. రైతులు సాగుచేసే పంట సమయంలో శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు పంటలను పరిశీలించి అధిక దిగుబడికి తగు సూచనలు, సలహాలు అందచేస్తారని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంసి చైర్మన్ రామచందర్‌నాయక్, కంది అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మనోజ్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ కిషన్, సంగారెడ్డి టెక్నికల్ ఏఓ ప్రతిభ, కంది సొసైటీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, ఏఈఓలు లోహిత, సంగీత, భాను, రైతులు పాల్గొన్నారు.

**సిర్గాపూర్ మండలంలో...**

**సిర్గాపూర్, జూన్ 3, ప్రభాతవార్త:** మండలంలోని ప్రతి గ్రామానికి చెందిన ముగ్గురు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు రూపొందించిన నాణ్యమైన విత్తనాలు (కంది, పెసర, సన్న గింజ వరి) రైతులకు మంగళవారం అధికారులు పంపిణి చేశారు. రైతులు అందుకున్న విత్తనాలలో కెఎన్ఎం-1638 రకం సన్నగింజ వరి, ఎంజిజి 295 రకం పెసర, డబ్లుఆర్‌జిఈ 97 రకం కంది విత్తనాలతో పంటను సాగుచేసి తిరిగి ఆ విత్తనాలను రైతులకు అందచేయాల్సి ఉంటుందన్నారు. మండలంలో 68 మంది రైతులకు విత్తనాలను అందచేశారు. రైతులు పంటను సాగు చేసే తరుణంలో వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు పంటలను పరిశీలించి అధిక దిగుబడికి తగు సూచనలు చేస్తారని మండల వ్యవసాయ అధికారి హరికృష్ణ తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తడాక్టర్ కె హరి, ఏఓ హరికృష్ణ, ఏఈఓ భాస్కర్, శివ కుమార్, మాజీ సర్పంచ్, నాయకులు పిరప్ప, జైరాజ్, కృష్ణ, ప్రకాష్, సంగారెడ్డి, బాల్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

**మనూర్‌లో...**

**మనూర్, జూన్ 3, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణి చేశారు. మండలంలోని ప్రతి గ్రామం నుంచి ముగ్గురు రైతులకు ఎంపిక చేసి తెలంగాణ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలచే తయారు చేసిన నాణ్యమైన విత్తనాలను (కందులు, పెసర, సన్నరకం వరి, జన్నలు) అందచేశారు. పంటల సాగులో రైతులు తీసుకోవాల్సి యాజమాన్య పద్దతులపై అధికారులు, శాస్త్రవేత్తలు వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహేష్ చౌహాన్, వ్యవసాయ శాస్త్రవేత్త వీరన్న, ఏఈఓలు సంగమేశ్వర్, వెంకటేష్, ప్రవీణ్, సంధ్య, ప్రశాంత్, రైతులు పాల్గొన్నారు.

**పెద్దశంకరంపేటలో...**

**పెద్దశంకరంపేట, జూన్ 3, ప్రభాతవార్త :** రైతులు నాణ్యమైన విత్తనాలను వాడుకోవాలని రాజేంద్రనగర్ యూనివర్సిటీ శాస్త్రవేత్త చైతన్య, వ్యవసాయ అధికారి కృష్ణ కోరారు. మంగళవారం రైతువేదికలో ఎంపిక చేసిన రైతులకు పెసర, వరి(ఫౌండేషన్) విత్తనాలను రైతన్నకు నేస్తం కార్యక్రమంలో భాగంగా అందజేశారు. రైతులు విత్తనాలు వేసుకున్న తర్వాత పంట దిగుబడి వచ్చేవరకు శాస్త్రవేత్త, వ్యవసాయ అధికారులు పర్యవేక్షి స్తార న్నారు. కార్యక్రమంలో ఏఈఓలు వినీత్, మమత, అఖిల్ ఉన్నారు.

**మల్లంపేట రైతువేదికలో...**

**పాపన్నపేట, జూన్ 3, ప్రభాతవార్త :** పాపన్నపేట మండలం మల్లంపేట రైతువేదికలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యం లో నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ ప్రొఫెసర్ ఏ. నిర్మల, మండల వ్యవసాయ అధికారి పి.నాగ మాధురి ఈ సందర్భంగా ప్రతి రెవెన్యూ గ్రామానికి వరి, పెసర విత్తనాలను అందచేశారు. రైతులు ఈ విత్తనాలు తమ పొలాల్లో పండించి మళ్ళీ రైతులకు విత్తనం గా అందించాలని కోరారు. ఏఈ ఓ.రజిత, జనార్ధన్, నాగరాజు, ఆసిఫ్, అభిలాష్. ఇతర రైతులు పాల్గొన్నారు.

## నూతన వరి వంగడాలతో అధిక దిగుబడులు

### -ఆత్మ కమిటి చైర్మన్ మల్లారెడ్డి

**చౌటకూరు, జూన్ 3, ప్రభాతవార్త:** నూతన వరి వంగడాలతో రైతులు అధిక దిగుబడులు అందుకుంటారని జోగిపేట డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ టి మల్లారెడ్డి అన్నారు. మండల కేంద్రమైన చౌటకూరులోని రైతు వేదికలో మంగళవారం రాజేందర్‌నగర్‌లోని వ్యవసాయ యూనివర్సిటీ అందచేసిన నూతన వరి వంగడాల విత్తనాలను ఎంపిక చేసిన రైతులకు 39 కిట్లు పంపిణి చేశారు. రైతులు పంట సాగు చేసే తరుణంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు పరిశీలించి తగు సూచనలు చేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నత్తి దశరథ్, మండల వ్యవసాయ అధికారి ప్రవీణ, ఏఈఓ దత్తురాజు, నాయకులు గుండన్నోల్ల శ్రీనివాస్‌రెడ్డి,

# ఐక్యత, క్రమశిక్షణతో ఎన్‌సిసి క్యాడెట్లు మెలగాలి

### కల్నల్ రమేష్ సరియాల్

**పటాన్‌చెరు, జూన్ 3, ప్రభాతవార్త:** ఎన్‌సిసి క్యాడెట్లు ఐక్యత, క్రమశిక్షణతో మెలగాలని సంగారెడ్డిలోని 33(టీ) బెటాలియన్ ఎన్‌సిసి క్యాంప్ కమాండెంట్, కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రమేష్ సరియాల్ సూచించారు. హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో పదిరోజులుగా నిర్వహిస్తున్న శిబిరం ముగింపు సమావేశంలో ఆయన క్యాడెట్లను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ శిబిరం క్యాడెట్లను నిజంగా మార్చివేసిందని, వారిని బలమైన వ్యక్తిత్వంతో, లోతైన జాతీయ భావంతో సన్నద్ధం చేసిందని పేర్కొన్నారు. శిబిరాన్ని సజావుగా, సురక్షితంగా నిర్వహించడానికి తోడ్పడిన అసోసియేట్ ఎన్‌సీసీ అధికారులు(ఏఎన్‌ఓలు), పీఐలు, పౌర సిబ్బందికి కల్నల్ సరియాల్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథులుగా గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఏ.ఫిలిఫ్ హాజరయ్యారు. జీవితంలో క్రమశిక్షణ ప్రాముఖ్యతను వర్మ నొక్కి చెబుతూ, చీమలు అనుసరించే క్రమశిక్షణ, సంఘటిత జీవనంపై ఓ కథను ఉటంకించారు. యూనిఫాం గుర్తింపునే కాకుండా, స్థితిస్థాపకత, సమగ్రత, కరుణ, క్రమశిక్షణను అలవరుస్తుందని అంబికా చెప్పారు. ముగింపు వేడుకలో వాలీబాల్, ఖోఖో, క్రాస్‌కంట్రీ రన్నింగ్, డ్రిల్ వంటి వివిధ పోటీలలో గెలుపొందిన వారికి ప్రశంసా పత్రాలను ఇచ్చి సత్కరించారు. క్యాడెట్ల నిబద్ధత, ఐక్యత, శక్తిని ప్రదర్శించే ప్రత్యేక సాంస్కృతిక వేడుకలు అందరినీ అలరించాయి. శిబిరంపై అధికారిక నివేదికను సమర్పించడంతో పాటు శిబిరం స్ఫూర్తి, కార్యకలాపాలను సంగ్రహించే వీడియో మాంటేజ్‌ను ప్రదర్శించారు. ముగింపు ఉత్సవాలలో సుబేదార్ మేజర్ రామ్ హరిగుర్జార్, కెప్టెన్ పి. విజయ, లెఫ్టినెంట్ ఆర్.మహేందర్ రెడ్డి, లెఫ్టినెంట్ యాదగిరి, జె.శంకరయ్యతో పాటు గీతం ఎన్ సీసీ కేర్ టేకర్ ఆఫీసర్ ఎస్.అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కల్నల్ రమేష్ సరియాల్

